21-2-1992 శుక్రవారం 10 పేజీలు సంపుటి :64 సంచిక:8 విడిప్రతి : రు. 1.50 లు

Regd. No. H.N.L. 18

జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

ఎన్నిక, గిన్నిక హుళక్కి – 'జీహుజూర్' తోనే ముక్తి

అయ్యో పాపం, హనుమ !

సిఎం విసిరిన పాచికలు ప్రత్యర్థులకు యమపాశాలైనాయి !

పిసిసిని గిరికీలు కొట్టించాడు ముఖ్యమంత్రి!

పిసిసి అధ్యక్ష ఎన్నిక తతంగం కొంతకాలం రాగం తీసి ఉన్మాద పదం పాడినట్లయింది. ముఖ్యనాయకుల ఏకమైనా, ఎన్నిక జరిగి తీరాల్సిందేనని పట్టుబట్టి నోరు చేసుకొని కేకలు పెట్టిందిన హనుమంతరావు ఉక్కిన పేములాగా రంగం నుంచి నిష్క్రమించారు. 20తేది ఉదయం తీవ్ర ఉద్రిక్తత మధ్య జరిగిన పిసిసి సమావేశంలో అధ్యక్ష కార్యవర్గ ఎన్నిక బాధ్యతను ప్రధానమంత్రి శ్రీ పివి నరసింహారావుకు అప్పగిస్తూ తీర్మానం చేశారు. ఎందరో హేమాహేమీలు హాజరైన ఆ సమావేశంలో ఒక్కరు నోరు తెరిచి అభ్యంతరం చెప్తే ఒట్టు. అయ్యవారు బెత్తం పట్టుకొగానే బల్లల మీది బుద్ధిగా

కూర్చుని ఒకటో తరగతి పిల్లల్లాగా, అందరు చార్జీలన్నీ తీర్మానానికి జై కొట్టి బయటకు వచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్ధనరెడ్డికి అఖండ విజయం ఇది. అక్కడ ఢిల్లీలో పిఎం పంజాబ్ ఎన్నికల విజయోత్సాహంతో మునిగితేలుతుంటే, ఇక్కడ సిఎం పిసిసి పెత్తందార్లను రాజకీయంగా చావచితకకొట్టి సెటిల్ చేసుకుంటున్నారు. పంజాబ్‌లో అపూర్వ విజయం పేరంపేర పివి నరసింహారావుకు పార్టీ లోపల జాతీయ స్థాయిలో తిరుగులేని ఇమేజ్ పెంచితే, అక్కడ జనార్ధనరెడ్డి రాష్ట్ర స్థాయిలో

సౌశిత్రి ఎదిరించేవారు లేకుండా పోయే అదృష్టం కలిసి వచ్చింది. రాజకీయ మామువ్వలేనప్పటో, మతతాపెంచిలు పెల్లి పైచేయి సాధించడంలో, ఢిల్లీ దర్బారు పెద్దల చేత తాను అనుకొన్న పనిని చేయించడంలో తనకు సాటి ఎవ్వరూ లేరని నిరూపించుకుంటున్నారు.

హనుమంత రావు ఎన్నికల విషయంలో ఎన్ని మాట్లాడినా, ఎన్ని ఆరోపణలు చేసినా జనార్ధనరెడ్డి ఇంతకాలం పల్లెత్తుమాట మాట్లాడలేదు. కాని లోలోపల రహస్యంగా పరిస్థితి తనకనుకూలంగా మల్చుకొనే పనులన్నీ చేసి పెట్టుకొన్నారు. వాటిలో ప్రథమమైనది – పిసిసి సానుకూలపరచు కోవడం హనుమంతరావు చేర్పానని

వెప్పిన్న 21లక్షల సభ్యత్వం హుళక్కేనని పిసిసి నమ్మించారు. 21లక్షల సభ్యత్వం నిజమైతే, క్రియాశీల సభ్యత్వాలను ప్రక్కన పెట్టినా, కనీసం 21లక్షల రూపాయల సిరి పిసిసి ఖాతాలో వుండాలి! కాని అందులో సగం కూడా లేదు. సభ్యత్వం నిజమైతే డబ్బు ఏమైపోయినట్లు? ఈ పాయింటును ఢిల్లీ పెద్దల చెవిలో ఊదించి పరిశీలకుల చేత అడిగించారు ముఖ్యమంత్రి. దానికి హనుమంతరావు దగ్గర సమాధానం లేదు. పిసిసి డెలిగేట్ల పరిస్థితి అంతే. జిల్లాల నుంచి పిసిసికి 450మంది డెలిగేట్లు ఎన్నికవుట్లు

హనుమంతరావు ప్రకటించారు. పార్టీ నియమావళి ప్రకారం ప్రతి డెలిగేటూ 50రూపాయల నామినేషన్ రుసుము చెల్లించాలి. కాని, పిసిసి కార్యాలయంలో కాని, డిసిసిల దగ్గర కాని ఒక్క రసీదు లేదు. ఇక డెలిగేట్లు ఎట్లా గెల్చినట్లు లెక్క అని ముఖ్యమంత్రి ప్రశ్న.

ఈ రెండు పాయింట్లూ పివి చెవికి బాగా ఎక్కాయి. ఆయన హనుమంతరావును 'లైట్'గా తీసుకొని, "లోక "లో వుండి జరగాల్సిన పని జరిపించేయమని జనార్ధన రెడ్డికి సలహాఇచ్చి పంపాడట. మూలవిరాట్టే ప్రాసిత అన్నప్పుడు ఉత్సవ విగ్రహాలు అడ్డగించలేవు కదా? జనార్ధనరెడ్డి ఢిల్లీలోనే కూర్చొని 585మంది పిసిసి డెలిగేట్ల జాబితా మాస్టర్‌కాపీ ఒకటి తయారుచేసి హైదరాబాదుకు తీసుకొనివచ్చారు. అందులో హనుమంతరావు పేర్లు పాతిక, ముప్పయి కూడా లేవు. 19తేది ఉదయం జాబితా ఫెయిర్ కాపీయింగ్ మొదలు పెట్టారు. ఇది తెలిసి హనుమంతరావు రాజశేఖర రెడ్డి, వెంగళరావు, ఢిల్లీ పరిశీలకులు, ఇతర నాయకులందరి దగ్గరకూ పరుగులు పెట్టారు. ఆయన ఎంత ఆరాటపడినా, ఢిల్లీకి ఫోన్లుచేసి బిగ్గరగా ఏడ్చినా, జనార్ధన రెడ్డి ఇంట్లో బ్లైప్ మిషన్

టకటకలు మాత్రం ఆగలేదు. ఢిల్లీ నుంచి వచ్చిన పరిశీలకులకు కూడా ఈ బ్లైప్‌మిషన్‌మీద తయారైన జాబితాయే అందంగా కన్పించింది. హనుమంతరావు – కళ్ళనీళ్ళు ఆయన వొక్కొ. తడవడం తప్ప. ఎవరి గుండెలనూ కరిగించలేరు. ఏదుపు దిగమ్రింగుకొని, నోరు కట్టుకొని "పివి హుకుం"ను సాష్టాంగ్స్ వాయిస్ ఫైయిల్‌లో అంగీకరించారు.

అప్పుడు రంగం ఢిల్లీకి మారింది. ఎంపిక బాధ్యత పివికి దఖలైంది! ఆయన ఎవరి పేరు చెప్తే వారిదే పిసిసి పెత్తనం. కథను ఇంతదూరం నడిపించిన జనార్ధనరెడ్డి క్లైమాక్స్‌ను మాత్రం విస్మరిస్తాడని భావించలేము. ఢిల్లీ కంఠం నుంచి రావలసిన తీర్మాని హైదరాబాద్ నుంచి

రంగాగారు వచ్చిపోయిన తర్వాత చేరిన పోస్టు కార్డు !

తపాలా శాఖ రోజురోజుకూ ఎంత క్షీణించి పోతున్నదో, అధ్వాన్నమైపోతున్నదో, అలసాపాలన లేకుండా పోతున్నదో తెలిపే సాక్ష్యం ఇది.

తన పార్లమెంటరీ జీవితానికి వజ్రోత్సవం జరుపుకున్న ఆచార్య 'రంగా ఢిల్లీ నుండి ఫిబ్రవరి 7 తేది నెల్లూరు లోని 'జమీన్‌రైతు' కు వ్రాసిన కార్డు ఆంధ్రగా ఫిబ్రవరి 15 తేది చేరింది. పోస్టాఫీసులో 8 తేది ముద్రపడితే, నెల్లూరు ముద్రలో ఏమీ కనపడటం లేదు కార్డులోని విషయం – తాను

మారాల తిమ్మయ్య వర్ధంతి సభలో పాల్గొనేందుకు 9 తేది నెల్లూరు వస్తున్నానని, 'జమీన్‌రైతు' కులుంటాన్ని కలుసుకుంటానని వ్రాశారు. రంగ గారు 9 తేది రాత్రి రానూ వచ్చారు. 10 తేది మమ్మలను పలకరించి పోనూపోయారు. కార్డు మాత్రం ఆయన వచ్చి పోయిన ఐదురోజులకు చేరింది.

తపాలా శాఖ నిర్వాకో తలవంచుకోవలసిన పని ఇది! పున్న శాఖల్లో 'బల్లా' పరుమ్మంటే లేని శాఖల్లో కల్పిస్తానని పూరిస్తారు కేంద్ర మంత్రి శ్రీ రంగయ్య నాయుడు !

10 తేది ఖద్దరాకర సభలో ఆచార్య ఎన్.జి.రంగాగారు మమతతో నాళ్ళింతో చివిద పూర్వక వందనం చేస్తున్న ముఖ్యమంత్రి ఎన్. జనార్ధన రెడ్డి

తేసిప్పుంటారు. పివికి సందర్భంబిట్లు పుంటినే తన పాచికలు పారుతాయని సిఎం కు తెలుసు.అందుచేతే మళ్లీ తులసీదాస్, జగన్నాధరావు పేర్లు కలు, కల్లుకున్న గాలిమేడలు పెండుతున్న ఆశలు ఈ క్రిందుద్దరోయాయి. ముఖ్యమంత్రి కీలరిగి వెళ్లిన వాటినే తాను

విన్పిస్తున్నారు. పేరు నిర్ణయానికి, హనుమంతరావు రంగంలో అందరికన్నా మాత్రం నిశ్చయం అయ్యో పాపం, హనుమ ! కన్ని గింగిరాలు తిరిగి క్రింద పడ్డాడు; పిసిసి కూడా గిరికీలు కొట్టింది.

– కొరడా పిడిలో

పంజాబ్‌లో పిఎం పిసిసిలో సిఎం ఒకే రోజు ఢంకా భజాయించారు

పదవీ మిఠాయిలు పంపకానికి సిద్ధం?

జిల్లాలో పదవుల పంపకం ప్రారంభించబోతున్నట్లున్నారు ముఖ్యమంత్రి. పదవి ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి ఎదురుచూస్తున్న కార్యక్రమం ఇది. జనార్దన రెడ్డికి

పిసిసి ఎన్నిక ముగియగానే కొందరి నోళ్లను తీపి చేయబోతున్నాడు ముఖ్యమంత్రి

జిల్లాలో అపారమైన అనుచర వర్గం వుంది. ఆయన పదవిలో లేని ఏడు సంవత్సరాలూ కనిపెట్టుకొని వున్న వారు పెద్ద సంఖ్యలో వున్నారు. అందరితోనూ ఆయనకు ఏదో ఒక రూపంలో ముడిపడి వున్నాయి. కష్టాల్లో ప్రక్కన నిలబడినందుకు, ఇప్పుడు తమను పదవులతో సత్కరించడం జనార్దన రెడ్డి బాధ్యత అని భావించే వారూ వున్నారు.

అయితే ఎందువల్లనో ముఖ్యమంత్రి ఏనాటి పైన ఈ సమస్యను నానవేశారు. ఎరితెల్చి చెప్పకుండా వాయిదా వేస్తూ వచ్చారు. ఉన్న పదవులు తక్కువ కావడం, ఆశించే వారి సంఖ్య ఎక్కువ కావడం ఈ నాన్చుడుకు కారణం కావచ్చు. ఒకరికి ఇచ్చి పదిమందిని అసంతృప్తి పరచేకంటే ఎవరికీ ఇవ్వకుండా అందర్నీ ఆశలో వుంచడం సమంజసమని ముఖ్యమంత్రి భావించి వట్టున్నారు.

జిల్లాలో సూళ్ళూరుపేట నుంచి ఉదయగిరి వరకు జనార్దనరెడ్డి శిష్యకోటి చాలానే వుంది. రాష్ట్ర స్థాయి పదవులాశించే వారు, జిల్లా పదవులు కోరేవారు, తాలూకా పరిధికి పరిమితమైన కమిటీలు, గిమిటీలు ఇచ్చినా తృప్తి పడేవారు—ఇట్లా వివిధ స్థాయిలలో వుంది శిష్యకోటి. రాష్ట్ర స్థాయి పదవులు కోరేవారిలో ప్రథములు శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి. ఆయన కమ్మ ఆపెక్స్ పదవి చూస్తున్నారు. నెలవాడ గోపాల

కొరవ 6 పేజిలో

పంజాబ్ ప్రజలు కాంగ్రెస్‌నే ఆదరించారు!

అనూహ్యంగా పంజాబ్ ప్రజలు కాంగ్రెస్ పట్ల విశ్వాసం ప్రకటించారు. ప్రపంచాన్నే విస్మయపరచే పరిణామం ఇది. ఈ వార్త వ్రాసే సమయానికి వెలువడిన

ఈ వారం విశేషాలు

ఫలితాలను బట్టి అకాలీ పార్టీలలో ఒకటైన పాటియాలా మహారాజా పార్టీ (అకాలీ-బాదల్) ప్రజాదరణ పొందలేకపోయింది. కాంగ్రెస్ అఖండ విజయం సాధించింది.

ఐదు ప్రధాన అకాలీ పార్టీలు ఎన్నికల బహిష్కరణ చేసినా, తీవ్రవాదులు చంపుతామని బెదిరించినా 25 శాతం మంది ప్రజలు ఓటింగ్‌లో పాల్గొని, ప్రజాస్వామ్యం పట్ల తమ మక్కువ చూపడం అసాధారణ విషయం. ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు నిర్ణయానికి లభించిన విజయం ఇది. అయితే పంజాబ్‌లో అకాలీల ప్రభుత్వం ఏర్పడివుంటే, తీవ్రవాద సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తీసుకుని చర్యల పట్ల సిక్కు వర్గాలలో నమ్మకం ఏర్పడి వుండేది.

* * *

తమిళనాడులోని కుంభ కోణంలో మహామహాల పుణ్యాది సందర్భంగా పుష్కర స్నానం కోసం వచ్చిన లక్షలాది మంది భక్తుల మధ్య తొక్కిడి ఏర్పడడంతో, ఒక వంతెన రెయిలింగ్, ఒక భవనపు పై కప్పు భాగం విరిగిపడి 48 మంది

కొరవ 6 పేజిలో



10 తేది నర్రవాడలో జరిగిన షష్టిపూర్తి మహోత్సవంలో మాదాల తిమ్మయ్యను సన్మానిస్తున్న ముఖ్యమంత్రి జనార్దన రెడ్డి

పినాకిని తీరం

ఇదేం వేలం వెర్రి !

సూర్యోదయం మొదలు నిద్రాసమయం వరకు అన్ని వేళలా ఆనందంలో మునిగి వుండే మిత్రులొకరు మొన్న ఇల్లు వెతుక్కుంటూ వచ్చారు. విద్యాధికులు, మంచివారు, రచయిత కూడా. అయితే ఏం ప్రయోజనం — అతన్ని చూసినప్పుడల్లా అయ్యో అని నొచ్చుకోవడం తప్ప చేయగలిగింది ఏమీ లేదు.

ఆ స్థితిలో కూడా అతను మాట్లాడే ప్రతి మాటా అర్థవంతంగా వుంటుంది. అతను ఎత్తుకుంటూనే ఏమిటీ వేలం వెర్రి — ప్రజలు ఇంత అభినందనల పరంపరా? పంచాయితీ సభ్యుడైనా పత్రికలలో ప్రకటనా ప్రకటనలా? అందులోనూ రాజీవ్ గాంధీ మొదలు ముఖ్యమంత్రి, జిల్లామంత్రి, తమ అభిమాన శాసనసభ్యుడు — స్థానిక నాయకుడుగా ఎన్నికైన వ్యక్తి బొమ్మల నుండి తన బొమ్మవరకు ప్రకటించుకోవడమా? అసహ్యంగా, రోతగా లేదూ? 'మెప్పు' వ్యవహారంగా, కృతజ్ఞతాభిమానంగా, అతిశయంగా, వికారంగా, విడ్డూరంగా వెగటుగా లేదూ? పూర్వం ఇటువంటి వెర్రి వ్యామోహాలు ఎరుగుదుమా? ఏమిటీ సంస్కృతి? — అతని మాటలివి.

నాస్తివమే, కొత్త సంస్కృతి, కొత్త సాంప్రదాయమే ఇది! ఇది ఒక పార్టీకో, ఒక వర్గానికో పరిమితమైంది కాదు. కాలం మారుతున్నది; తరం మారుతున్నది; విలువలు మారుతున్నాయి; సంస్కృతులు సాంప్రదాయాలు కూడా మారుతున్నాయి. ఆ మార్పుల కారణంగా వచ్చిన మార్పే ఇది. పాత వారికి ఇది కొత్తగా వుండవచ్చుగాని, కొత్త వారికి ఈమాత్రాలు తక్కువగానే వుంటుంది. 1992 లో వుంటూ, ఏ 1932 నాటి పరిస్థితులతో పోల్చుకొని ఆశ్చర్యపడడం, ఆవేదన చెందడం అవివేకమే అవుతుంది. కాలం తీరే అంత అనుకుంటే, మనుషుల స్వభావాలు అంతే అనుకుంటే, వలు గురితో నారాయణ గా సర్దుకొని పోతేనే మనశ్శాంతి. లేకుంటే బూజుపట్టిన అభిప్రాయాలు గలవారుగా, కాలదోషం పట్టిన వారుగా, బ్రతకలేని వారుగా, ఛాందసులుగా ముద్రపడతారు; అటువంటి వారిని ఏంత మనుషులుగా చూస్తారు. నిజమా!

1937 ప్రథమ కాంగ్రెస్ మంత్రివర్గం నుండి చూస్తున్నాను. తాలూకా బోర్డులు, జిల్లా బోర్డులు — జిల్లా పరిషత్తులు — జిల్లా ప్రజా పరిషత్తుల నుండి చూస్తున్నాను. జాతీయ అభివృద్ధి బ్లాకుల నుండి మండల ప్రజాపరిషత్తుల వరకు చూస్తున్నాను. ప్రాథమిక సహకార పరపతి సంఘాల నుండి సింగిల్ విండోల దిగజారి పోతున్నారేమిటి — విలువలు ఇంత పడిపోయినా యిపుడే ఇవి మొదలు పెట్టారు. సింగిల్ విండో అధ్యక్షుడిగా ఎన్నికైనా పత్రికల్లో

కొరవ 6 పేజిలో

జమీన్‌రైతు

కావేరి సమస్య

కావేరి జలాల సమస్య సమస్యగానే మిగిలిపోయింది; ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు ఏర్పాటు చేసిన సమావేశమూ వ్యర్థమైంది. మరీ విచారకరమైన విషయమేమంటే, ఎంతో ఆర్భాటంగా జరిగిన ఈ సమావేశంలో అసలు కావేరి నీళ్ళ పంపకం పై చర్చలే జరుగలేదు. కర్ణాటకలో తమిళులపై జరిగిన దౌర్జన్యాలపై విమర్శ, కసుర్లతోనే పుణ్యకాలం గడిచిపోయింది.

కావేరి జలాల సమస్య చాలా సున్నితమైనది. ఎల్‌టిటిఇ వంటి వరహింతకుల పలుకుబడి అపరిమితంగా పెరిగిపోయి వున్న తమిళనాడులో ఈ సమస్య అపరిష్కృతంగా వుండటం ఎంతటి దుష్పరిణామాలకు దారి తీస్తుందో ఊహించలేము. ఇప్పటికే ఆ రాష్ట్రంలో అనేక కావేశాలు పెరిగిపోయివున్నాయి. ఇరుగు పొరుగు రాష్ట్రాల మధ్య విద్వేషాన్ని, ప్రజల మధ్య ఎడబాటు ధోరణిని ప్రేరేపించే దశకు చేరుకుని వుంది సమస్య. పంజాబ్‌లో తీవ్రవాదుల ప్రాబల్యానికి తొలి కారణం నదీ జలాల పంపకమేనన్న వాస్తవాన్ని జ్ఞప్తికి తెచ్చుకుంటే, తమిళనాడులో ఈ సమస్యను నానవేయడం ఎంత ప్రమాదకరమో అర్థమౌతుంది.

వ్యక్తిగతంగా నాయకత్వ స్థాయి, తమ పాలనా పరిధిలోని ప్రజల అవసరాలు, భౌగోళిక, చారిత్రక పరిస్థితుల పట్ల అవగాహన లేని, ప్రజలను చైతన్యవంతులను చేయలేని బంగారప్ప వంటి రాజకీయ మరుగుజ్జులు ముఖ్యమంత్రులుగా రావడం వల్ల ఏర్పడుతున్న విపత్కర పరిస్థితి ఇది. వారికి తాత్కాలిక ప్రయోజనాలు, ఓట్ల పెట్టెలు వంటి వాటిపై తప్ప, దీర్ఘకాలిక అవసరాలు, ప్రజల మేలు వంటి వంటి వాటి పట్ల శ్రద్ధ వుండదు. దక్షిణ భారత దేశంలో శాంతి, సౌహార్ద్ర భావాలతో ముడిపడి వున్న ఈ సున్నితమైన సమస్యను ముఖ్యమంత్రులకు వదలకుండా, ప్రధాని స్వయంగా పరిష్కరించడం అవసరం. ఒకటికి పది సమావేశాలు విఫలమైనా, అన్ని వర్గాల ప్రజలను ఒప్పించి మెప్పించే వరకు వదలకుండా కృషి చేయడం ఆయన ధర్మం.

సహకార సంస్థలు

సహకార ఎన్నికలు జరిగిపోయాయి. తెలంగాణ నక్సలైట్ల భయం, కోర్టుల చిక్కులు ఎన్నికల నిర్వహణకు ఆటంకం కల్పించలేక పోవడం హర్షణీయం. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి పట్టుదలగా శ్రమించి మృతప్రాయంగా వుండిన సహకార సంస్థలకు జీవం పోశారు.

అల్లలుకగానే పండుగ కాదన్నట్లు, ఎన్నికలు జరపగానే ప్రభుత్వ బాధ్యత తీరిపోదు. రాష్ట్రంలో సగం సహకార సంస్థలు, మరీ ముఖ్యంగా గ్రామస్థాయి సంఘాలు జీవచ్ఛవాల వలె వున్నాయి; ఆర్థికంగా దివాలా స్థితికి చేరుకున్నాయి. అధికారులు, అనధికారులు ఎవరికి దొరికింది వారుగా, వీలైనంత వరకు దోచుకుని, పీల్చి, పిప్పి చేసి వదలిపెట్టారు వీటిని. రైతుల లోనూ వీటి పట్ల విశ్వాసం నశించి, బకాయిలు కట్టడం మానుకున్నారు. మార్కెటింగ్ సొసైటీలైతే అవినీతితో కుళ్ళిపోయి వున్నాయి. సగం బ్యాంకులు అప్పులిచ్చే పరిస్థితిలో లేవు. వీటిని ఇట్లనే వదిలేస్తే — ఎన్నికైన అధ్యక్షులు పదవి దొరికిందని తృప్తి పడటానికి తప్ప, మరి దేనికీ పనికి రావీ ఎన్నికలు.

సహకార సంస్థలు స్వాహాకార సంస్థలుగా మారడానికి కారణాలు అధ్యయనం చేసి, కన్నం దొంగలను కనిపెట్టి, భవిష్యత్తులోనైనా ఆ దోపిడీకి ఆస్కారం లేని విధంగా చట్టంలో మార్పులు తేవడం అవసరం. అధికారుల పెత్తనాన్ని తగ్గించి, అనవసరపు నియంత్రణలు తొలగించి, నిబంధనలు సరళతరం చేసి, ఎన్నికైన కార్యవర్గాలకు స్వయం నిర్ణయాధికారం ప్రసాదించి, అవినీతికి పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకునే నిబంధన ప్రవేశపెడితే — సహకార సంస్థలు కొంతలో కొంత ప్రయోజనకరంగా తయారౌతాయి. ఆ సమయంలో సహకార సంస్థలకు స్వయంపోషకత్వం సిద్ధించే మార్గం, నిధుల సమీకరణకు దోవ కనిపెట్టాల్సి వుంది. ప్రభుత్వం ఇచ్చే నిధులపై ఈ సంస్థలు ఆధారపడడం వ్యర్థం.

జమీన్‌రైతు

20-2-1942

10 పేజీలు ! అణా

నెల్లూరు ముచ్చట్లు

రంగనాథ గరుడసేవ

స్థలగుంటలో 28వ తేదీ, నెల్లూరులో 1వ తేదీ గరుడసేవ

వావిళ్ల జబ్బు

వావిళ్ళ వెంకటేశ్వర శాస్త్రిగారు పక్షవాతంతో జబ్బుగా వున్నారు. గ్రంథం సమ్మతి ఆంధ్ర వాఙ్మయం వుండే వరకు వావిళ్ళ పేరు శాశ్వతం కదా! త్వరలో ఆరోగ్యవంతులగుదురు గాక.

పరామర్శ

కె.ఎస్.కేసరి (కేసరి కుటీరాధిపతి) గారి ధర్మపత్ని చనిపోయినన్న వార్త కలోరం. కేసరి గారికి మా యోదార్పులు.

కావలి విషయాలు

14వ తేదీ సాయంత్రం సభాకం మంత్రి ఉపన్యసించారు. యుద్ధ సన్నాహాన్ని గూర్చి బోర్డులో తీర్మానాన్ని గూర్చి నిర్మాణ కార్యక్రమాన్ని గూర్చి చక్కగా విపులీకరించారు.

జిల్లా బోర్డు వారి హయ్యరు ఎలిమెంటరీ పాఠశాల కొరకు భవన వేలము 16తేది సాగింది. హైదరాబాద్ నవాబ్‌ను ఐశ్వర్యంలో తల దన్నే కవ్యాణపరమేశ్వరిరూ 200లకు తనకు కావాలన్నది అంత తక్కువకు ఇవ్వనన్నారు ప్రెసిడెంటు. వేలం నిల్చిపోయింది. చివి! పీళు గూడా కోపిల ఏతకాలమందుకు? బోర్డువి గూడా ప్రజల సొమ్మే గదా! తగ్గించి యిచ్చేమనకేమిటి న్యాయం అంతపెద్ద స్థలము, బిల్డింగు నాలుగు వేలర్పా చేయదా? బోర్డు గారూ తక్కువకు అమ్మొద్దు సుమా!

కాంగ్రెసు మీటింగు

జిల్లా కాంగ్రెసు సమావేశం 17 తేది జరిగింది. మిరియన్స్, జనాబ్ గార్లకు సానుభూతి తీర్మానించారు. జనరల్ బాడీలో తక్కువుండే 24 మందిని భర్తీ చేశారు. నిర్మాణ కార్యక్రమం కాకి తల సాధ తీర్మానించారు. యుద్ధోపద్రవది దినాల్లో శాంతిదళ ఏర్పాట్లు చేయుటనే గూర్చి తీవ్రంగా ఆలోచించి గోపాలరెడ్డి, ఎ.సి. సుబ్బారెడ్డి, రాఘవయ్య మొన్నగువారిని ఒక సంఘముగా వేశారు.

50 ఏళ్ళ క్రితం ఈ వారం

వీరు జిల్లాలో సంచరించి శాంతి దళముల యేర్పాట్లు చేతురు. ఈ యేర్పాటు చేయుటకు గోపాలరెడ్డి, రాఘవయ్య, ఎ.సి. సుబ్బారెడ్డి, నారాయణరావు గార్లు 21 వ నాయుడుపేటలోను, 22 తేది సూళూరుపేటలోను సంచరింతురు.

28 తేది సాయంత్రం కందుకూరు సభలో జరుగును. శ్రీ గోపాలరెడ్డి గారు ఉపన్యసింపుదురు. శాంతిదళ ఏర్పాట్లు జరుగును. శ్రీ గోపాలరెడ్డి గారు కందుకూరు, కనిగిరి, దర్శి, పొదిలిలో గూడా పెరుమాళ్ళ నాయుడు గారు ఏర్పరచు కార్యక్రమం ప్రకారం సంచరింతురు.

యల్లాయపాళెం దోపిడీ కేసు

పై కేసు మార్చి 13 తేదీన నెల్లూరు జిల్లా సెషన్ కోర్టులో విచారింపబడనున్నది. ముద్దాయిల పక్షాన గ్రాంటు వహించనున్నారు.

గంతవరం నాగస్వరం

నెల్లూరంతా హోర్తెత్తి పచ్చింది జిల్లాలో సరిగమ పదనిసలు ప్రారంభించిన స్వదేశీ మంగళం తాగాడా పద్యారు. అహా! ఏమి పాడినా పాడిందంటి ఆ నాగస్వరం

కొమరిక కుప్ప తగులు బెట్టుట

ఎంత ఘోరం! ఎంత ఘోరం! గతసంవత్సరం కరణం గారి ఈ 18 పుట్ల ధాన్యపు కుప్పను దుండగీయంత్రు తగులబెట్టారు. ద్వితీయ విఘ్నం కూడదని కాబోలు ఈ సంవత్సరం కూడా 9పుట్లయ్యే కుప్పను 14తేది రాత్రి తగులబెట్టారు. జల్తిసహిత కుటుంబం, మాదిగలు తప్ప తక్కి నందరు వచ్చి ఆర్పారు. నాలుగైదు పుట్లు బొత్తిగా పనికి రాకుండా పోయినవి. పొన్నలూరు వీరరాఘవ రెడ్డిగారు లేకపోయినా వారి కమతం వారు అతి శ్రద్ధగా పనిచేశారు. పార్టీలు చాలా మట్టుకు సర్దుకుపోయిన ఈ దినాల్లో ఇలాంటి ఘోరం జరగడం అన్యాయము.

నాయుడు పేట బోర్డు

పౌరులకు విన్నపం — గత ప్రెసిడెంటు ఎన్నికల్లో అంత వ్యాపారాలవల్ల బోర్డు రద్దు అయ్యింది. దాని ప్రతిఫలం అనుభవించాము. గాన, యికనైనా అట్టిగతి పట్టకుండా నిష్పక్షపాతంతో సేవ చేయు వ్యక్తిని ఎన్నుకొనుట మంచిది.

కట్టడానికి పన్నెండేళ్ళు పట్టినా కాపురానికి పనికిరాని ఇళ్ళు!

నెల్లూరు శివార్లలోని కల్లూరు పల్లెలో హౌసింగ్ బోర్డు ప్రారంభించిన ఇళ్ళ నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుందో ఎవరూ కనిపెట్టలేకపోతున్నారు. 1980 లో సర్వే జరిపి, వెయ్యి రూపాయల డిపాజిట్ సేకరించారు. అప్పటికి పన్నెండేళ్ళయింది. అప్పుడు ఎంటక ఇళ్ళ ఖర్చు అంచనా — 70 వేలు ; ఇప్పుడది లక్ష 10 వేలకు చేరుకున్నది. పూర్తయ్యేనాటికి అంకెలెంతకు పోతుందో చెప్పలేము.

ఆలస్యం జరిగితే జరిగింది — పనైనా శుభ్రంగా చేస్తున్నారా అంటే అదీ లేదు. నాణ్యత లేని సామగ్రితో, పరమ నాసిరకంగా జరుపుతున్నారు నిర్మాణాన్ని. సిమెంట్‌లో ఇసుకబదులు, ఇసుకలో సిమెంట్ కలుపుతున్నారు అది మిక్సింగ్ సరిగా లేదు. క్యూరింగ్ కోసం నీళ్లు చల్లడం అసలే లేదు. ఈ అలంకరణ నిర్మాణం వల్ల పూర్తయిన ఎల్‌ఐజి ఇళ్ళను తీసుకునే వారికి తృప్తి లేదు. చాలామంది తమ డిపాజిట్లు వాపసు తీసుకొని, ఇళ్లు వద్దని వ్రాసి ఇచ్చేస్తున్నారు.


హౌసింగ్ బోర్డులో నిర్మాణ పర్యవేక్షణకు 10 మంది ఇంజనీర్లు వున్నారు. వారందరూ ఏమి చేస్తున్నట్లు? ప్రజల పట్ల వారికి బాధ్యత ఏమీ లేదా? కనీసం ఇప్పుడైనా, నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేసి, కాలనీని స్వాధీనం చేయాలని కోరుతున్నాము.

— పి.వి. ఆర్.

నెల్లూరు

ఆత్మకూరు బస్టాండు రోడ్డు అధ్వాన్నం !

నెల్లూరు ఆత్మకూరు బస్టాండు అండర్ బ్రిడ్జి దగ్గర అధ్వాన్నపు



రోడ్డును రిపేరు చేయడం పట్ల అధికారులకు వేళాకోళం లేదు. బ్రిడ్జి పరమైన నైపు రోడ్డు, పల్లెలూళ్ళలోని దొంకలను తలపింపజేస్తుంది. ప్రముఖుల కార్లు రైల్వే స్టేషనుకు పోవడానికి ఇబ్బంది అని కాబోలు, ఆ రోడ్డు మాత్రం గుంటలు పూడ్చారు; రెండవ ప్రక్క అట్లనే వదిలేశారు అది అన్యాయం కాదా ? ఫర్లాంగు దూరం కూడా లేని రోడ్డును రిపేరు చేయించలేని అసమర్థులమై సందుకు అధికారులకు సిగ్గుగా లేదా ?

— కె. రాజగోపాల్

నెల్లూరు

నష్టం వస్తే పోస్టాఫీసు మూతా ?

గ్రామస్థాయిలో పని చేసే పోస్టాఫీసులను మూసివేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం విచారకరమైన విషయం. నష్టం వచ్చి

9వ పేజీలో

సరైన జాగ్రత్త తీసుకొంటే మొక్కజొన్నలోనూ మంచి దిగుబడి!

జిల్లాలో మొక్కజొన్న పంటాను 1,75,000 ఎకరాల విస్తీర్ణంలో పండించే వీలుంది. ఎకరాకు సరిపోయేంత వీరు ఆవుదాని సాగు చేస్తే, మొక్కజొన్న పంట దిగుబడిని తగ్గకుండా ఉంటుంది. అయినప్పటికీ ఇప్పుడు పండించే విస్తీర్ణంగా పరిమితిని మించి యాజమాన్య పద్ధతులు పాటిస్తే, రైతు సోదరులు అధిక దిగుబడులు పొందవచ్చును. ప్రస్తుత సీజను కాలంలో — మొక్కజొన్నకు అనువైన పలు రకాలను, యాజమాన్య పద్ధతులపై వివరాలు క్రింద క్లుప్తంగా పొందుపరుస్తున్నాం.

వి.ఆర్.36

ఈ రకము పంటకాలం 110-120 రోజులు. గింజ నాణ్యత గల దిగుబడి హెక్టారుకు 6-6.5 టన్నులు. అగ్గితెగులు, టుర్సికమ్ ఆకుమచ్చ తెగులను తట్టుకొంటుంది.

రాశి

కాల పరిమితి 115 రోజులు. హెక్టారుకు దిగుబడి 5.5 – 6.0 టన్నులు. గింజ మంచిగా ఉంటుంది. వీరి ఎత్తుగా పెరిగి కాండము బలమైన పాత్రకు తట్టుకొంటుంది. అలాగే విత్తిన నేలపై గింజ నాణ్యత బాగా ఉంటుంది. అగ్గి తెగులు కొంతవరకు తట్టుకొంటుంది. కాని 'టుర్సికమ్ బైరసు' తట్టుకోలేదు.

యస్. యల్. ఆర్ -13969

ఈ రకం కాలపరిమితి 105 రోజులు. మొక్కలు పొట్టిగా ఉంటాయి;

వేసవిలో పైరు వేసినప్పుడు దిగుబడి హెక్టారుకు 6 టన్నులు. గింజ నాణ్యత కలది. అగ్గి తెగులును, టుర్సికమ్ బైరస్ తెగుళ్ళను తట్టుకోలేదు.

యస్.యల్.ఆర్ -26706

గతసారి పరిశోధనాలుగా రైతుల పొలాల్లో పరీక్షించబడిన ఈ రకము కాలపరిమితి 110 రోజులు. మొక్కలు మధ్యస్థ పొడవు; పైరు వరకు గింజ నాణ్యత గల 6-6.5 టన్నుల దిగుబడి నిస్తుంది. అగ్గి తెగులు, 'టుర్సికమ్ బైరస్' ల ఉధృతిని తట్టుకోలేదు.

యం.టి.యు - 7014

ఈ రకం గత ఒకటి రెండు పంట కాలములలో మన జిల్లాలో పరీక్షింపబడుతున్నది. ఈ రకము పంట కాలము 125 రోజులు. హెక్టారుకు దిగుబడి 7 టన్నుల వరకు ఉంటుంది. గింజ నాణ్యత గల్గి పొడవుగా యుంటుంది. అగ్గితెగులును తట్టుకుంటుంది.

జె - 13

ఈ రకము కాల పరిమితి 100-105 రోజులు. దిగుబడి హెక్టారుకు 6-6.5 టన్నుల వరకు ఉంటుంది. మొక్కజొన్న కన్నా 'ఎరగారు' పంట కాలంలో హెచ్చు దిగుబడి నిస్తుంది. గింజ పొడవుగా

కరవు 8 పేజీలో

టౌన్ గబ్బు పట్టిపోవడానికి మునిసిపల్ ఇంజనీర్లే కారణం!

నెల్లూరు మునిసిపాలిటీ ముదనష్టపు పరిపాలనా తీరుపై ఆవేదన చెందని పౌరులెవ్వరూ ఉండరు. అటువంటి పౌరులలో ఇంజనీరు శ్రీ టి. కోదండరామి రెడ్డి గారు ఒకరు. కోదండరామి రెడ్డి పాతతరం ఇంజనీరు; వృత్తి పట్ల విశ్వాసం, చిత్తశుద్ధి, ఇంజనీరింగ్ శాస్త్రం పట్ల పూర్తి అవగాహన, పరిజ్ఞానం కలిగిన వ్యక్తి. ఇంజనీరింగ్ అంటే ఏమిటో తెలియని మనిషి, మునిసిపాలిటీ కొత్త పైరుకాలువలు వేసి రోడ్లు చూస్తుంటే కడుపు మండి పోతుంది. ఈ సంగంలో నిప్పులులైన వారి మనోభావాలు ఎంతెంత తీవ్రంగా ఉంటాయో చెప్పాలా! ఆయన మాటల్లోనే వరవండి.

> మునిసిపాలిటీ ముదనష్టపు పాలనపై ఒక ఇంజనీరు ఆవేదన

మునిసిపాలిటీలో కొన్ని కాలువలను పూర్తిగా ఎత్తి వేసినా, కుదించి సామర్థ్యం కొనసాగించినా పౌరులకు జరిగే నష్టం ఏమీ ఉండదు. అటువంటి దండగమారిన శాఖలలో ఇంజనీరింగ్ విభాగమూ ఒకటి. వీళ్ళు చేసే పనులలో ఇంజనీరింగ్ ఏకోశానా కన్పడదు. చిన్న మురికి కాలువ కూడా సరిగా కట్టడం వీరి చేత కావడం లేదు. మునిసిపల్ ఇంజనీర్లు కట్టించే కాలువలే టౌన్‌లో సగం రోగాల బాధకు కారణం అనడం నిజం. పైరు కాలువలు—రోడ్లు గ్రాస్ చేయవలసి వచ్చిన చోటల్లా పొమాలీల ద్వారం అంతటి ఎత్తుకట్టలు కట్టి, వాననీరు ప్రవహించకుండా నిరోధించి, టౌన్ నంతటినీ గబ్బు పట్టిస్తున్న ఘనత, మహాఘనత వహించిన మునిసిపల్ ఇంజనీర్లది.

ఇంజనీర్లు కాలువపై శ్లాబులు వేస్తారు. ప్రక్క రోజే కాంట్రాక్టర్ సిబ్బంది వచ్చి వాటిని పీకి ప్రక్కన పడేస్తారు. దానివల్ల ఆ కాలువ పూడిపోతుంది; ఆ రోడ్డు పనికి రాకుండా పోతుంది. రోడ్లు రిపేరు చేసేటప్పుడు వాన నీరు ఏ వైపుకు పారుతాయనే విషయమే పట్టించుకోరు. ఇష్టం వచ్చినట్లు బండలు పరిచి, ఎత్తు లేపేస్తారు. పాతిక పడుమ వాన కురిసినా, టౌన్ ఒక నీటి మడుగు అయిపోతున్నది అందువల్లనే. గత పదేండ్లలో టౌన్‌లో పరపలకు బాధ్యత 80 శాతం మునిసిపాలిటీ వారి ఎత్తులపై మాత్రం కాదు.

టౌన్‌లో అధిక భాగం వాటర్ పైపులు, పైపులు పగిలిపోయి ఉన్నాయి. కొన్ని చోట్ల రోడ్లపై పారుతున్నాయి.

కరవు 8 పేజీలో







9వ తేది ఏసి స్టేడియం నిర్మాణం కోసం 50 లక్షల చెక్కును కలెక్టర్ కె. రాజుకు అందజేస్తున్న ముఖ్యమంత్రి జనార్దనరెడ్డి, క్రీడల మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, సద్విద్యా కుమారి చక్రవర్తి, ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే శేఖర రెడ్డి.

> సణుగుడు

* స్టేడియం కట్టే ముందే సమస్యలన్నీ అధ్యయనం చేయండి!

ఏసి స్టేడియంకు కాయ విమోచనం కల్పించనున్నారు. ముఖ్యమంత్రి ఎన్. జనార్దన రెడ్డి, శ్రీ రామచంద్రుడి కాలు తగలగానే రాయి రూపంలోని అహల్యకు జీవం వచ్చినట్లు, సమాధి రాయిగా మిగిలి వుండిన ఏసి స్టేడియంకు జనార్దన రెడ్డి మంజూరు కాగితంతో విముక్తి లభించింది. వట్టి కాగితం కాకుండా, నెల్లూరుకు వస్తూ వస్తూ 50 లక్షల రూపాయల చెక్కు కూడా తెచ్చి కలెక్టర్‌కు ఇచ్చి వెళ్ళారు. తక్కిన 50 లక్షలను దంతే బాధ్యత జెడ్పీ, ఆనం రామనారాయణ రెడ్డిలకు అప్పచెప్పారు.

ఎప్పటి సమస్య ఇది? నెల్లూరులో స్టేడియం కట్టాలనే ప్రతిపాదన, ఎప్పుడు కల్గిందన్నది 'చరిత్ర' కారులు పరిశోధించి తేల్చవలసినంత పురాతనమైనది. స్టేడియంకు స్థలం మంజూరు చేసి కూడా పది సంవత్సరాలైంది. 1976 డిసెంబర్ 6 తేదీ- స్టేడియం నిర్మాణం కోసం ప్రభుత్వం అరవై ఒకటిన్నర ఎకరాల స్థలం మంజూరు చేసింది. అప్పటి నుంచి ఎవరో ఒకరు స్టేడియం కట్టడానికి ప్రయత్నం చేయడం, ఆ తర్వాత మర్చిపోవడం సర్వసామాన్యమై పోయింది. స్టేడియంకు ఏసి పేరు పెట్టి, కమిటీలో తమకు స్థానం కల్పించారన్న కృతజ్ఞతతోనైనా ఆనం కుటుంబీకులు దీని నిర్మాణానికి కృషి చేసివుండవలసింది. స్థలం మంజూరైన తరువాత రెండు సంవత్సరాలలో జిల్లా నాయకత్వం, అధికారం, పెత్తనం సమస్తం వారి చేతుల్లోనే వుండినాయి. ఆ తర్వాత కూడా కొంత కాలం ఆ కుటుంబీకులు పదవుల్లో వుండినారు. స్పోర్ట్స్ కౌన్సిల్ ఛైర్మన్‌గా ఆనం రామనారాయణ రెడ్డి ఏదో తంటాలు పడడం తప్ప, మరెప్పుడూ మరెవ్వరూ స్టేడియం కోసం మనసుపెట్టి పనిచేసింది లేదు. తన తండ్రి పేరుతో శాశ్వత సంస్థ వెలుగొందుతుందని తెలిసినా, కనీసం భక్తవత్సల రెడ్డి గారు సైతం కొద్దిపాటి శ్రద్ధనూ కనబరచలేదు. పదవుల్లోకి వచ్చినంత మాత్రాన ప్రజలకుపయోగపడే పనులు చేయాలన్న రూలేమీ లేదనే సూత్రంతో ఆ తరం ఆనం కుటుంబీకులు కాలం గడిపేసినట్లున్నారు. రామనారాయణ రెడ్డి చేసిన ప్రయత్నాలకు కొంత రాజకీయ రాహువు అడ్డం పడినట్లుంది అప్పుడు. ఆ గ్రహణం విడిచేప్పటికి రామనారాయణ రెడ్డి పదవీ యోగమూ ముగిసి పోయింది. స్టేడియంను నిర్మింప జేసిన ఘనత జనార్దన రెడ్డికి లభిస్తున్నది. ఆయన ముఖ్యమంత్రిత్వం వల్ల జిల్లాకు జరిగిన ఉపయోగాలలో ఇది ఒకటిగా నిల్చిపోతుంది.

అయితే స్టేడియం నిర్మాణానికి కోటి రూపాయలు సరిపోతాయా? ఇప్పటి ధరలతో పోల్చి చూస్తే ఒక మూలకు చాలదామొత్తం. స్టేడియం నిర్మాణానికి డిజైనింగ్ ఎవరు చేస్తున్నారో కూడా తెలియదు. ఆర్ అండ్ బి అధికారులకు వదిలి పెడితే — అండర్ బ్రిడ్జిల మాదిరి అధ్వాన్నంగా తెల్లారుతుంది. స్టేడియంల కట్టడంలో అనుభవం వున్న ప్రైవేటు కన్సల్టెన్సీ సంస్థలను సంప్రదించి రూపకల్పన చేస్తే పెట్టే కోటి ఖర్చుకు ప్రయోజనం. ఢిల్లీ, బొంబాయి వంటి నగరాలలోని స్టేడియంలను పరిశీలించి, ఆ తర్వాత డిజైన్ చేయడం మంచిది.

ఏసి స్టేడియంకు వున్న ప్రధాన లోపం — సరైన రాకపోకల సౌకర్యం లేకపోవడం. దానికి రోడ్డు వుండేది ఒకే ఒక వైపు. తూర్పున రైలు కట్ట, ఉత్తర దక్షిణాలలో భవనాలు వున్నాయి. పడమర వున్న రోడ్డు కట్టు కూడా పొమాలీల గెస్టహౌస్, కళ్యాణమండపి సగభాగం ఆక్రమించేశాయి. రాకపోకలకు వెలుపల్నే స్థలం పోతుంది వంద మీటర్లు కూడా లేదు. అందులోనే అన్ని ఎంట్రీ గేట్లు పెట్టాలి. 30,40 వేల మంది

కరవు 8 పేజీలో

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

రొయ్యల సదస్సు వేపల మంత్రి రాక!

నెల్లూరు లోని స్టేట్ బ్యాంక్ రొయ్యల పెంపకం దార్ల ఆర్థిక సమస్యలు చర్చించడానికి ఒక సదస్సు నిర్వహిస్తున్నది. 24 తేది ఉదయం నుంచి సాయంత్రం వరకు కస్తూరిబా కళా క్షేత్రంలో జరిగే ఈ సదస్సులో వేపల మంత్రి శ్రీ పి. లక్ష్మయ్య, బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ బాలకృష్ణ వాయర్, ఆర్.ఎం. శ్రీ వైద్యనాథన్ తదితరులు పాల్గొంటారు. రొయ్యల రైతులందరిని పిలుస్తున్నారు — లోన్ బ్రాంచి మేనేజర్ శ్రీ చంద్రశేఖరావు.

వ్యవసాయ ప్రదర్శన

మార్చి 7,8 తేదిలలో వైఎంసి గ్రౌండ్సులో వ్యవసాయ ప్రదర్శన జరుగుతుంది. పంటలు, పూలు, పండ్ల చెట్లు, పండ్లు, కూరగాయలు వంటి వాటితో పాటు, పశువుల ప్రదర్శన కూడా వుంటుంది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ పొంబలసివరాజా పాల్గొంటారు.

నకిలీ సర్టిఫికేట్లు — విద్యార్థుల అరెస్ట్!

ఇంటర్మీడియట్ పాసైనట్లు నకిలీ సర్టిఫికేట్లు సమర్పించి కాలేజిలలో అక్రమ ప్రవేశం పొందిన విద్యార్థులు కొందరిని పోలీసులు అరెస్ట్ చేశారు. గత రెండు మూడు సంవత్సరాల నుంచి జిల్లా వ్యాప్తంగా ఒక ముఠా ఈ సర్టిఫికెట్లను సరఫరా చేస్తున్నట్లుంది. ప్రభుత్వానికి సమాచారం అందడంతో, అన్ని కాలేజిలలోనూ దీని పై దర్యాప్తు జరపమని ఆదేశించిందట. నకిలీ సర్టిఫికేట్లు గుర్తించడానికి ప్రభుత్వమే కొన్ని సూచనలిచ్చింది. వాటి ప్రకారం సర్వోదయ కాలేజిలో రికార్డులు పరిశీలిస్తే 14 మంది దొంగలు దొరికారట. వీరు కాలేజీల నుంచి టిసిలు తీసుకొని, దొంగ మార్కుల లిస్టు పాస్ సర్టిఫికెట్లు సమర్పించి డిగ్రీలలో చేరిపోయారు. సాధారణంగా మార్కుల లిస్టు కంప్యూటర్‌పై ప్రింట్ అవుతుంది. అచ్చు ఉర్దూగా వుంటుంది. కాని ఈ నకిలీ సర్టిఫికెట్లు మామూలు టైపు చేశారట. ప్రింటింగ్ కూడా వాసిరకంగా వుండట వుంటుంది. చిట్టిగుంట, కావలి ప్రాంతాలకు చెందిన కొందరు ఒక ముఠాగా ఏర్పడి, ఈ రాకెట్ నిర్వహిస్తున్నారట. అప్పటికి సర్వోదయ కాలేజిలో మాత్రమే దర్యాప్తు పూర్తయింది. ఇతర కాలేజీలలో ఇంకా రికార్డులు పరిశీలించలేదు. వెంకగోపాల స్వామి కాలేజిలో పైపైన చూస్తే కొన్ని దొరికాయట. మొత్తం దర్యాప్తు చేస్తే వందల సంఖ్యలో బయటపడవచ్చునని వదంతి. కొందరు ప్రబుద్ధులైతే ఈ నకిలీ సర్టిఫికెట్లు ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిలో సమర్పించి, ఉద్యోగాలు కూడా పొందారట. కేవలం కాలేజిలలో దర్యాప్తు చేసి, విద్యార్థులను అరెస్ట్ చేసినంత మాత్రాన ఈ ముఠా బయట పడుతుందనుకోలేము. పోలీసులు లోతుగా దర్యాప్తు జరిపి, తెరవెనుక వున్న వారిని బయటకు లాగటం అవసరం. ప్రభుత్వమే ఈ విషయములో ఒక నిర్ణయం తీసుకొని, ఈ సర్టిఫికెట్ల ...

సంస్థలు పెట్టినా ఈ బాధ్యత అస్పష్టంగం బాగుంటుంది.

మునిసిపల్ గొడవ మళ్ళీ మొదటి కొచ్చింది!

నెల్లూరు మునిసిపాలిటీలో కోటి 50 లక్షల రూపాయల విలువైన పనులకు టెండర్లు పిలవాలని ఛైర్మన్ శ్రీ చిరమిరెడ్డి, కొందరు కౌన్సిలర్లు చేసిన ఆందోళన మళ్ళీ మొదటి కొచ్చింది. దీనిపై వారు 10 రోజులు ఆందోళన చేశారు. ముఖ్యమంత్రి వద్దకు వెళ్ళి, ఆయన లేదు వెళ్ళమన్నారు. టి.కె.రెడ్డిని ప్రాధేయపడితే, ఆయన చిర్విలాసంగా నవ్వి ఊరుకున్నారు. చివరకు కలెక్టరు కోర్కెం చేసుకొని 40 లక్షల రూపాయల పనులు టెండర్లు పిల్చేటట్లు కమీషనర్‌ను ఒప్పించారు. గుడ్డి కంటె మెల్ల మేలని, కౌన్సిలర్లు ఆందోళన విరమించారు. అయితే సార్ టెండర్లు పిల్చి రెండు రోజుల్లో కాంట్రాక్టర్లకు పనులు పంపకం చేసేయాలని కమీషనర్‌ను పత్తిడి చేశారట. అంత తొందర దేనికో అర్థం కాదు. మామూలుగా టెండర్లపద్ధతి పాటిస్తే వర్క్ ఆర్డరు విడుదల చేసేసరికి తమ పదవులు ఊడిపోతాయని భయపడ్డారేమో మరి! ఈ తర్వాత ఏ కాంట్రాక్టరు వీరి ముఖం చూస్తారు చెప్పండి. కమీషనర్ శ్రీ రామనారాయణ రెడ్డి హైదరాబాదుకు పోయి వచ్చారు. ప్రభుత్వం నుండి వ్రాతపూర్వకమైన ఉత్తర్వులు వచ్చే వరకు టెండర్ల విషయములో ఎటువంటి చర్య తీసుకోవద్దని డైరెక్టరు కార్యాలయము వారు చెప్పారట.

వర్లకొండ నక్సలైట్లు — వట్టి బెదిరింపే!

రాపూరు తాలూకా వర్లకొండలో ఒక సిమెంట్ గోడౌను తగులబెట్టి నెల్లూరు జిల్లాలోనూ తాము ఉన్నామన్పించారు నక్సలైట్లు. 15 తేది రాత్రి ముగ్గురు రాడికల్స్ నాటు తుపాకులు పట్టుకొని వచ్చి గ్రామ శివార్లలోని కాంట్రాక్టర్ క్యాంపుకు సంబంధించిన ఒక సిమెంట్ గోడౌను, రెండు పూరిపాకలను తగులబెట్టారు. వెంకయ్య అనే ఈ కాంట్రాక్టరుకు వారిదివరకే రెండు జాబులు వ్రాశారట. కూలీ రేట్లు పెంచమని; కాని ఆయన ప్రతిస్పందించక పోవడంతో ఈ బెదిరింపుకు దిగారు.

కూలీరేట్ల పెంపు, సారాయి ధర తగ్గింపుపై రాపూరు ప్రాంతంలో నక్సలైట్ల హడావుడి చేస్తున్నమాట నిజమే కాని; దగ్గాలు, దహనాలకు పాల్పడడం మాత్రం ఇదే ప్రథమం.

అయితే ఈ దుండగానికి పాల్పడిన నక్సలైట్లు, వాటిలో ఆరితేరిన వారుగా కన్పడడం లేదని చెప్తున్నారు. ముగ్గురూ 18–20 సంవత్సరాల వయస్సు కల్గిన యువకులే. వర్లకొండలో వున్నంతసేపూ వారు తడబడుతూ, భయంభయంగా కన్పించారట. వారి దగ్గర వున్నది కూడా నాటుతుపాకీ. కాలేజిలలో చదివే రాడికల్స్ ఎవరైనా ఈ దుండగానికి పాల్పడివుంటారని పోలీసుల అభిప్రాయం. అందువల్లే వారు దీనిని పెద్ద సీరియస్‌గా పరిగణించడం లేదు.

విద్యాపల్లెలో సంఘటనలు వచ్చి తీవ్రంగా పరిగణించవలసిన స్థాయిలో జిల్లాలో నక్సలైట్ల సమస్య లేదనుకోరాదని పోలీసులు విశ్వసిస్తున్నారు. దళ నాయకుల వంటివారు జిల్లాలో ప్రవేశించే వాతావరణం ఏర్పడలేదని వారి అంచనా. తీవ్రవాదులు తమ హార్డ్‌కోర్ కార్యకలాపాలు ప్రారంభించాలంటే స్థానిక ప్రజలలో వారికి గట్టి పట్టు ఏర్పడాలి; ఏదైనా హత్య వంటి కార్యక్రమం చేపడితే తక్షణం అజ్ఞాతవాసానికి వెళ్ళ ఏర్పాటుండాలి. పోలీసుల కన్నుగప్పి గురించి తెలిపి, వారికి ఆశ్రయం కల్పించే గ్రామాలు, మిలిటెంట్లు దొరకాలి. మన జిల్లాలో పరిస్థితి ఇంకా అంతదూరం వచ్చిందని భావించలేము. గతంలో కూడా తురిమెర్ల బస్ దహనం వంటి సంఘటనలు జరిగాయి. ఆ తర్వాత ఆగిపోయాయి. ఇదీ అంతే కావచ్చు. దిన పత్రికల వార్తలు మాత్రం గ్రామాలలో భయంకర వాతావరణం సృష్టిస్తున్నాయి. రైతాంగం భయకంపితం అవుతున్నది. పేజీలు నింపాలనే ఆరాటంతో, 'సెన్సేషనల్ స్టోరీ' ప్రచురించాలనే ఆపత్రయంతో స్థానిక విలేకరులు పంపే ఊహాగానాలకు విశేష ప్రాధాన్యత ఇచ్చి, వాస్తవాల పరిగణన మాని, ప్రచురించడం వల్ల తీవ్రవాదులకే లాభం కల్గుతున్నది.

వర్ధమాన సమాజం ఎన్నికలు

నెల్లూరు వర్ధమాన సమాజ కార్య వర్గ ఎన్నిక కొరకు సర్వ సభ్య సమావేశం మార్చి 14 తేది సాయంత్రం 6.30 గంటలకు జరుగుతుందని, సభ్యత్వ రుసుం బాకీ వున్న వారు ఓటింగుకు అనర్హులని, ఈ బాకాయిలు ఫిబ్రవరి 29 తేది సాయంత్రం లోగా లైబ్రరీ పని చేయు కాలంలో చెల్లించిన వారు అర్హులవు తారని, సభ్యుల జాబితా కార్యాలయంలో చూచు కోవచ్చునని కార్యదర్శి శ్రీ అగస్త్యరెడ్డి వెంకురెడ్డి తెలియ జేస్తున్నారు. ప్రతి సభ్యునికి వ్యక్తిగతంగా మీటింగు నోటీసులు పంపు తున్నామని, ఏ కారణం వల్ల నైనా చేరని వారు దీనినే నోటీసుగా భావించి పాల్గొన వలసిందిగా కూడా కోరుతున్నారు. ఈ సమావేశంలోనే టవున్‌హాలు పాలక వర్గ ప్రతినిధి ఎన్నిక కూడా జరుగుతుందట.

వైద్యనాథన్‌కు డిజియం ప్రమోషన్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తిరుపతి రీజనల్ మేనేజర్ శ్రీ ఆర్ వైద్యనాథన్ డిప్యూటి జనరల్ మేనేజర్‌గా ప్రమోషన్ పొందారు. ఆయన్ను ప్రతిష్ఠాత్మకమైన కలకత్తా ఓవర్‌సీస్ బ్రాంచికి అధిపతిగా నియమించారు.

వైద్యనాథన్ తిరుపతికి వచ్చిన రెండేళ్ళలోనే నెల్లూరుతో అత్యంత సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకున్నారు. బ్యాంకు కష్టమర్లతో అంతటి స్నేహభావం పెంపొందించుకున్న బ్యాంకు రీజనల్ మేనేజర్లు అరుదని చెప్పవచ్చు. పరిశ్రమలు కష్టాల్లో వుంటే సమయంల్లో రూల్సును ప్రక్కన పెట్టి సహాయం చేయడానికి వెనుకాడేవాడు కాదు. ఉద్యోగం తిరుపతిలోనైనా, నెలలో సగ భాగం నెల్లూరులో గడిపేవారు.

ఉన్నత పదవిలోకి వెళ్ళిన వైద్యనాథన్ గారికి మా అభినందనలు.

గ్రామాధికార్ల నియామకం

